# పెద్దలకు మాత్రమే



## నల్లబాటి రాఘవేంద్రరావు
## కొత్త రుచి

వూరిబైట పొలాల సోయగం మనోహరంగా వుంది! విరహతాపంతో తపిస్తున్న కన్యల్లా బరువుగా ముందుకు వంగిన వరికంకులను పదునైన కొడవలితో కోస్తున్నారు అందమైన సింగారులు!

ఆ మట్టూరా అన్నీ కోతకొచ్చిన వచ్చని వేళే.

"ఒరేయ్ వంద్రీ... మన చేలో కోతకి పక్కూరునుంచి కోతకి కొత్తగా కన్నెపిల్లలెవరయినా వచ్చార్రా!" ఒత్తుగా, బొద్దుగా వంకరులు తిరిగి పెరిగిన మీసాన్ని సరిచేసుకుంటూ అడిగాడు అర్జునరావు.

"ఒక పిల్ల నవనవలాడిపోతుందండయ్యగారు. దాన్ని చూస్తుంటే దోరజాంకాయని కసక్కున కొరికినట్టు కొరకాలనిపిస్తుందండి" వంద్రిగాడు నోరూరుస్తూ చెప్పాడు.

"దాన్ని తీసుకురారా... పో"

"పెద్దయ్యగారు వచ్చేత్తే అల్లరయిపోద్దేమోనండి"

"మా నాన్నా... ఒరేయ్ నేను పట్నంలో చదువుకొనేటప్పుడు నా వంకన అక్కడకొచ్చి లాడ్జింగులో దిగి ఎన్ని చీరలు ఎంచేవాడో. నేనెప్పుడైనా ఆ విషయం అల్లరి చేసానా? పోరా... దాన్ని తీస్కురా"

పరుగున వెళ్ళిన వంద్రిగాడు కాస్సేపట్లో ఒక అందమైన అమ్మాయిని వెంట తీసుకొని గట్టు దాటించి పొలం పక్కనున్న బోరింగ్ షెడ్ దగ్గరి పాకలోకి వచ్చాడు.

* * *

"ఏవూరే మంది...?"

"నా పేరు నీలమ్మండి. పక్కూరండి. మా అమ్మకి కూలీ డబ్బులతో మాత్రలు కొనాలని పనికొచ్చానండి"

"నీలమ్మా... ఎందుకే అలా ఏడుపు ముఖం పెడ్తావు. మొదట కొత్తగా వున్నా ఒకరోజు వంగి కోతకోస్తే అలవాటైపోద్దిలే. నువ్వు ఈ డబ్బు తీసుకొని వెళ్ళిపోవే. మీ అమ్మకి మాత్రలు ఇచ్చేసి మధ్యాహ్నం పనిలోకి వచ్చేసెయ్"

"చిత్తం! ఎంత మంచి బాబుగారండీ వత్తానండి" నీలమ్మ ఇరవై రూపాయలు బొడ్డులో దురుముకొని వెళ్లిపోయింది

ఆ అందం అర్జునరావు కామునా దుర్ని కసుక్కున కొరికేసింది. ఆమె బొడ్డును రాజధానిగా చేసుకొని ఎప్పుడు రాజ్యం ఏలుదామా అని అర్జునరావులో నవనాడులు తహతహలాడిపోయాయి.

ఎంత అందం ఆమెది! పైట కప్పుకున్నా పబ్లిక్‌గా కనిపించే ఆ బత్తాయికాయల్లాంటి అందాలు... పూర్తిగా కట్టుకోడానికి సరిపడక కనిపించే ఆ ఉదరభాగపు నునుపుదనపు సొంపులు అతడిని పిచ్చెక్కించి, వెర్రెక్కించి సెక్సు స్టయిల్లో విహరింపచేశాయి.

"ఏంటయ్యగారూ, మీరు ఇంత మంచోరా. ఆ పిల్లని ఏదేదో చేసేత్తారనుకున్నాను"

వంద్రిగాడి మాటలకి అర్జునరావు పకపకా నవ్వాడు.

"పిచ్చివాడా, కొత్తపిల్లని పట్టేటప్పుడు అన్ని సందర్భాలలోను ఆ మొరటుదనం పనికిరాదురా.

దీనికి దాని బాధలే కాని, దాని లోకమే కాని ఎదుటి మగవాడు మాట్లాడే ఏ సెక్సుమాటా అర్థంకాదురా. 'రావే నా పక్కలో పడుకోవే' అని మగోడన్నా దానికేం తెలియదురా. ఇలాంటి పిల్లకి దాని చేతుల్తో అదే బట్టలు పూర్తిగా విప్పేసి మన మంచం మీదకి వచ్చేటట్టు నమ్మకం కలిగించాలిరా. పిచ్చి వెధవా. అర్థమయిందా?" అర్జునరావు జేబులో సిగరెట్ పెట్టె తీసి ఒక సిగరెట్ నోట్లో పెట్టుకున్నాడు. వంద్రిగాడు గుటకలు మింగుతూ పైకిలేచి అగ్గిపుల్ల వెలిగించాడు.

* * *

దూరంగా నీలమ్మ రావటం అర్జునరావు కంటపడింది.

నీలమ్మ సరాసరి అర్జునరావు వున్న బోరింగ్ షెడ్ పక్క పాకలోకి దూరిపోయింది.

"రావే ఎలాగుందే మీ అమ్మకి?"

"మాత్రలు పట్టుకెళ్ళి ఏసానండి. కొంచెం తగ్గిందండి. పనిలోకి ఎల్తానండి. వత్తానండి"

"ఆగు. ఆగవే నీలమ్మా. చిరిగిపోయిన జాకెట్టులో పనేం చేస్తావ్. అందరూ బైటకు తన్నుకొచ్చే అందాలు చూడరూ? ఆ జాకెట విప్పేయ్. అలా కంగారేంటి? మా ఆవిడ జాకెట్టు తెచ్చాను. అలా పక్కకెళ్ళి ఏసుకో"

"ఎందుకండి"

"ఎందుకేంటి. నే చెప్పినట్టు చెయ్యి"

నీలమ్మ జాకెట్ అందుకుంది. ఓ పక్కగా వెళ్ళి వెనక్కు తిరిగి పాత జాకెట్ విప్పి వుండగా మట్టి సూరిలో దూర్చి మరో జాకెట్ వేసేసుకుంది. త్వరత్వరగా. అర్జునరావు జాకెట్ సరిపోయిందో లేదో చూస్తానని పైట పక్కకు తియ్యమని అడగ్గానే నీలమ్మ బెదిరిపోయింది. అర్జునరావు నీలమ్మకు దగ్గరగా వచ్చాడు. బిగదీసి దూర్చుకున్న పైట చివరికొంగు మొలలోంచి బైటకు లాగాడు.

మొలమీద అతని చేతి స్పర్శకు అప్పుడే ఒక్క గుటక వేసిన నీలమ్మ స్థితి అర్జునరావు గ్రహించాడు. పైటను తొలగిస్తూ అర్జునరావు నీలమ్మ బిగుతు అందాల్ని నొక్కాడు.

భుజాలు, నడుము జలదరించుకున్నాయి నీలమ్మకు.

"ఈ జాకెట్ కొంచెం వదులైందే నీకు. ఈ చంపు గుండ్రంగా రావాలే. ఈ రెండోది కూడా గుండ్రంగా వుండాలే. ఎంత గుండ్రంగా వుంటే అంత గొప్ప అందమన్నమాట. నేను పట్నం వెళ్ళినప్పుడు నీకు మంచి

## సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరై పోతాయి.

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.



జాకెట్లు కుట్టించి తెస్తాను"

"నిజమాండి!" నీలమ్మ పిచ్చిదానిలా ఆశ్చర్యంగా అడిగింది. అర్జునరావు ఆమె ఆనందించటంతో తను విజృంభించాడు.

"ఇలారా... మంచం మీద కూర్చో జాకెట్ విప్పెయ్"

"భయంగా వుందండి" బొత్తాల మీద చేయి పెడుతూ అంది నీలమ్మ. అర్జునరావు ఆమె మొదటి బటన్ తీసేసరికే పూర్తి శృంగార ఆనందాన్ని అనుభవించినవాడిలా మారిపోయాడు.

నీలమ్మ రెండో బటన్ తీసేసింది. చంద్రిగాడు పరుగున పాకలోకి వచ్చాడు. పెద్దదొర వస్తున్నాడని చెప్పి మళ్ళీ పరుగున బైటకు పోయాడు. నీలమ్మ కంగారుపడలేదు. అర్జునరావు హడావుడిగా పైకిలేచి నీలమ్మను జాకెట్ కట్టుకొని ... పైటకప్పుకొని తొందరగా పనిలోకి వెళ్ళమని చెప్పి పంపించేసాడు.

* * *

నీలమ్మను మర్నాడు పట్నం తీసుకొచ్చాడు అర్జునరావు. తనకు బాగా తెలిసిన హోటల్‌లో రూమ్ 'బుక్' చేశాడు.

జాకెట్లు కుట్టిస్తానని అందుకే తీసుకొచ్చానని అర్జునరావు చెప్పటంతో నీలమ్మ కంగారుపడనేలేదు.

మళ్ళీ అర్జునరావు సెక్స్ ప్రాక్టీస్ మొదలెట్టాడు.

"నీలమ్మా... జాకెట్ విప్పెయ్యవే"

నీలమ్మ బొత్తాలు నాలుగూ విప్పేసింది గబగబా.

అర్జునరావు ఆమె ఉత్సాహానికి తెగ సంతోషపడిపోయాడు. మొట్టమొదటి 'ఛాన్సు' అయి వుంటుంది. తహతహలాడిపోతుంది పిట్ట అనుకున్నాడు.

జాకెట్ విప్పి పక్కన పడేసింది నీలమ్మ.

అవి చూసి "వారేవా! నిజమైన ఆడదంటే నువ్వేనే. ఇలా స్పీడుగా వుండాలి వ్యవహారం. ఈ జాకెట్ నేను టైలరుకే ఇస్తాను. నువ్వు అలా పడుకో"

"ఎలాగండి?"

"ముడి విప్పేసారేటి బాబుగారు?"

"ఏం ఫర్వాలేదే. నీకు స్వర్గం చూపిస్తాను"

విజృంభించిన అర్జునరావు ఆ తర్వాత ఆమెను కిలకిల నవ్వించి తన ధ్యేయం నెరవేర్చుకొనే ప్రయత్నం మొదలెట్టాడు. ఆమె కళ్ళు మూసుకుంది. అడ్డు చెప్పలేదు.

అర్జునరావు ఆమెను పూర్తిగా ఆక్రమించి తన కోరిక తీర్చుకుంటున్నాడు. ఆమె కూడా అతనికి పూర్తి సహకారం ఇస్తూ... రకరకాల రుచులు చూపించింది. అర్జునరావు ఆనందానికి అవధులే లేవు!

"ఏమే నీకెప్పుడైనా అలవాటుందా?"

పులకించిపోయిన శరీరంతో అర్జునరావు బాహుబంధాల నుండి పక్కకు వచ్చిన నీలమ్మ తనలో తాను సిగ్గుపడిపోయింది. త్వరత్వరగా బట్టలేసుకుంది.

నీలమ్మ బాత్‌రూంలోకి వెళ్ళిపోయింది. అర్జునరావు నీరసం నుండి తేరుకొని బాత్‌రూంలోకి వెళ్ళి చూసేసరికి నీలమ్మ లేదు. కంగారుగా బట్టలు వేసుకొని హోటల్ అంతా వెదికాడు. ఆమె ఎక్కడా కనిపించలేదు.

* * *

నాలుగురోజుల తర్వాత అర్జునరావుకి ఒక లెటర్ వచ్చింది.

పోస్ట్‌మాన్ సంతకం పెట్టించుకొని 50 రూపాయల ఎం.ఓ ఇచ్చాడు. మతిపోయినట్లయింది అర్జునరావుకి తనకు ఎం.ఓ చేసేవాళ్ళు ఈ ప్రపంచంలో వున్నారని తెలిసి.

అర్జునరావుగారికి,

ఛా. తప్పుగా సంబోధించాను. రాస్కెల్ అర్జునరావ్.

నువ్వు కాలేజీలో చదువుకొనే రోజుల్లో ఒకామె నిన్నభిమానించి నీ రూమ్‌కి వచ్చి కోరిక తీర్చమని అడిగింది. అప్పుడు నువ్వు ఎంతోమంది అమ్మాయిల వెంట తిరిగేవాడివి. నీకోసం వచ్చినామెను అందంగా వుండదని మామూలుగా కాకుండా ఘోరంగా అవమానించి మరీ పంపించావు.

దానికి ప్రతీకారం ఇదేరా. ఆనాటి 'నీలా'ని నేనే!

అప్పట్లో రోజూ నీ వెంటపడే నన్ను అసహ్యించుకున్నావు. ఇప్పుడు గెటప్... భాష మార్చేసరికి నాలో 'సరికొత్త రుచి' కనబడిందటరా ఫూల్! ఏ ఆడదాన్ని ఎలా తార్చాలో నీకు తెలుసున్నట్టే ఏ వైపు మగాడిని ఎలా లొంగదీసుకోవాలో నీ అవమానం తర్వాతే నేర్చుకున్నానురా బేవర్స్! నీ ఇరవైకాక నేను నీకు కష్టపడినందుకు ఇచ్చే ఫీజు ముప్పై. మొత్తం ఏభై పంపానురా. స్కౌండ్రల్!

ఇట్లు
'నీలా'

లెటరు చదవటం పూర్తిచేసిన అర్జునరావు స్టన్నయిపోయాడు.

**-వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్ ***